జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 21 జనవరి 2026 పేజీలు : 14




2 లో..

నల్గొండలో హుడా డేట్స్, నట్స్ షాప్ ప్రారంభం

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

# ప్రపంచానికి ఆదర్శం

**నాణ్యతలో రాజీ లేదు -**
**నెలకొకసారి తనిఖీ చేస్తా**
**ఈ ఏడాది చివరికి పాఠశాల పూర్తి**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**గరిడేపల్లి,జనవరి 20,(ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియ ల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఆదర్శవ ంతమైన విద్యాసం స్థలుగా నిలవబో తున్నాయని రాష్ట్ర నీటిపా రుదల, పౌ రసరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంగళవారం మంత్రి హుజూర్ నగర్ పరిధి గరిడేపల్లి మండలం గడ్డిపల్లి సమీపంలో ...మిగతా 2లో

2 లో..

## కార్యాలయం కోసం రోడ్డెక్కిన రెండు శాఖల కీచులాట

**సబ్ రిజిస్ట్రార్ -ఎన్ ఎస్పీ అధికారుల మధ్య తీవ్ర వాగ్వివాదం**

**పరస్పరం గదులకు తాళాలు వేసిన వైనం**



## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత




2 లో..

## కలెక్టర్ హనుమంతరావుకు పుష్పగుచ్ఛం అందజేత సిడిపిఓ రేఖల స్వరాజ్యం



**ఆలేరు జనవరి 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల సిడిపిఓ రేఖల స్వరాజ్యం మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జంగమ్మ, అంగన్వాడి టీచర్ సుగుణ ,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ రక్షణకు హెల్మెట్ అత్యంత

# కీలకమైన సాధనం

**మద్యం సేవించి వాహనం నడిపితే**
**వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**
**నల్లగొండ లో రోడ్డు భద్రతపై**
**అవగాహనా సదస్సు**

9 లో..



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచానికి ఆదర్శం

**నాణ్యతలో రాజీ లేదు – నెలకొకసారి తనిఖీ చేస్తా**

**ఈ ఏడాది చివరికి పాఠశాల పూర్తి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా పాఠశాల ఈ ఏడాది చివరికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.5.36 లక్షల చ. అడుగుల విస్తీర్ణంలో,2,500 మంది విద్యార్థులకు వసతి కలిగిన విద్యా సౌకర్యాలు అత్యాధునిక స్కూల్ భవనాలు,హాస్టళ్లు, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రం లోని యంగ్ ఇండియా స్కూల్‌ల్లో అఖాఇ సిలబస్ మరియు ఇంగ్లీష్ మీడియం విద్యను అమలు చేసి,విద్యార్థుల ను దేశ?అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేయగలవారుగా తీర్చిదిద్దు తామని వెల్లడించారు.గడ్డిపల్లికి ఇంత గొప్ప విద్యాసంస్థ రావడం గర్వకారణం,భవన నిర్మాణంలో నాణ్యత అత్యంత ముఖ్య మే సమస్యలు వెంటనే పరిష్కరిస్తా ను,నెలకొకసారి స్వయంగా తనిఖీ చేస్తాను అని అన్నారు.పాఠశాల నిర్మాణంలో నివారణ,భద్రత చర్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల సంస్థ అధికారి గణపతి రెడ్డిని కోరారు.ఇరవై కోట్లతో మంజూరైన బీటీ డబుల్ రోడ్డు పనులను ఈ వేసవి లోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 79 నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు జరిగిందని వాటిలో 76 పాఠశాలల కు టెండర్లు పూర్తయ్యాయిని, గడ్డిపల్లి పాఠశాలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసి అప్పగిస్తామని రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల ఎండి గణపతి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ కె.నరసింహ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్,ఆర్అండ్ బి ఈఈ సీతా రామయ్య,ఆర్డీవో శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయం కోసం రోడ్డెక్కిన రెండు శాఖల కీచులాట

## సబ్ రిజిస్ట్రార్ -ఎన్ ఎస్పీ అధికారుల మధ్య తీవ్ర వాగ్వివాదం

## పరస్పరం గదులకు తాళాలు వేసిన వైనం





**మిర్యాలగూడ, జనవరి 20,( ప్రజాజ్యోతి ):**

శాఖల మధ్య సమన్వయ లోపం.. ఉన్నతాధికారుల స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వెరసి కార్యాలయం కోసం ప్రభుత్వం లోని రెండు శాఖలు ఎన్ఎస్పి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఉద్యోగులు,సిబ్బంది తీవ్ర వాగ్వివాదంతో కీచులాడుకుంటూ రోడ్డెక్కిన వైనం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులో మంగళవారం చోటుచేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు భవనాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వకార్యాలయాలను తక్షణమే ఖాళీ చేసి అనుకూలంగా, ఖాళీగా ఉన్న ఇతర శాఖల కార్యాలయాలకు మార్చాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎన్ఎస్పి క్యాంపులో డిఎస్పి కార్యాలయం పక్కన ఉన్న ఏ టైప్ భవనాన్ని కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ బలరాం,తమ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి భవనాన్ని స్వాధీనం చేసుకునేందుకు వచ్చారు. కాగా అప్పటికే ఆ భవనాన్ని ఎన్ఎస్పీ డీఈఈ కార్యాలయంగా ఉపయోగించుకుంటున్నామని, పైగా తమ శాఖకు చెందిన పై అధికారులు గానీ,కలెక్టర్ ఆదేశాలు కానీ తమకు అందలేదని తెలుపుతూ కార్యాల యాన్ని ఖాళీ చేయబో మంటూ భీష్మించుకు కూర్చున్నారు. దీంతో ఇరు శాఖల అధికారులు, సిబ్బంది పరస్పరం వాదులాటకు దిగారు. ఎలాగైనా ఖాళీ చేసి భవనాన్ని తమకు అప్పగించాలంటూ ఒకరు, ససేమిరా ఖాళీ చేయమంటూ మరొకరు తీవ్ర వాగ్వివాదానికి, తోపులాటకు దిగడంతో పెద్ద ఎత్తున జనం గుమికూడారు.స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఎన్ఎస్పి డి ఇ ఇ శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా తాము ఉప కార్యనిర్వహణ అధికారి కార్యాలయంనిర్వహిస్తున్నామని, ఇప్పుడు సడన్ గా వేరే శాఖ అధికారులు వచ్చి ఖాళీ చేయమంటే ఎలా కుదురుతుందని అన్నారు. తమకు కలెక్టర్ నుండి ఆదేశాలు ఏమి అందలేదని స్పష్టం చేశారు. ఎన్ఎస్పి క్యాంపు అంతటికి తాను అథారిటీ అధికారినని వారికి అనుకూలమైన మరో భవనాన్ని ఏర్పాటు చేయమని ఉన్నతాధికా రులు ఆదేశిస్తే చూసి పెడతామని అంతేకానీ దౌర్జన్యంగా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయంటూ ఖాళీ చేయించేందుకు ప్రయత్నించటం, తనతో సిబ్బందితో వాదులాటకు దిగటం పద్ధతి కాదన్నారు. ఇదే విషయంపై సబ్ రిజిస్ట్రార్ బలరాం మాట్లాడుతూ ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాలతో జరుగుతున్న వ్యవహారమని, వచ్చే నెల నుండి భవనానికి అద్దె కూడా చెల్లించబోమంటూ ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.జిల్లా కలెక్టర్ తమకు ఈ భవనాన్ని కేటాయిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఉత్తర్వులు చూపారు . ఇదే విషయం ఎన్ఎస్పి అధికారికి తెలిపినా,వారు భవనాన్ని అప్పగించకుండా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అడ్డుపడుతున్నా రని అన్నారు.ఇక్కడ ఇంత తతంగం నడుస్తున్నా ఇటు ఎన్ఎస్పి ఉన్నతాధికారి కానీ, అటు సబ్ కలెక్టర్ కానీ కార్యాలయానికే పరిమితమై ఫోన్లో ఆదేశాలు జారీచేస్తుం డటం గమనార్హం కాగా, స్పష్టత కరువైన ఇరుశాఖల సిబ్బంది ఈ భవనం మాదంటే, మాదంటూ గదులకు రెండు తాళాలను విడివిడిగా వేయటం కోసమెరుపు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**నల్లగొండ జనవరి 20 (ప్రజా జ్యోతి )**

హాలియా అనుముల మండలం లోని బంటు వారి గూడెం గ్రామానికి చెందిన చింతకాయల కిరణ్ కుటుంబ సభ్యులకు, ఆర్.పి రోడ్ లో ఉన్న బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ సిబ్బంది ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి, యాభై వేల చెక్కును మేనేజర్ మాలతి, జానయ్య, నరేష్, ప్రశాంత్ అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ లో గోల్డ్ లోన్ తీసుకుంటే కేవలం 350. రూ. కి 50000 రూపాయలు కవరేజ్ గల లైఫ్ ఇన్సూరెన్స్ ఉందని. కస్టమర్ కి ఏదైనా కారణం వలన మరణం ఆక్సిడెంట్ ప్రమాదం జరిగిన లేదా అనారోగ్యం మరణించిన మా బజాజ్ గోల్డ్ లోన్ లో ఇన్సూరెన్స్ కవరేజ్ మొత్తం లోన్ లో కానీ నామినీకి గాని క్లెయిమ్ సెటిల్ అవుతుందని తెలిపారు.




# నల్గొండలో హుడా డేట్స్, నట్స్ షాప్ ప్రారంభం

**మంచి నాణ్యత,రుచి తాజాగల డ్రై ఫ్రూట్స్**

**వాల్ నట్స్ తొ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చు మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**

**నల్గొండ టౌన్ జనవరి 20(ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణ కేంద్రంలో ప్రకాశం బజార్ తారక జ్యువెలర్స్, లైఫ్ స్టైల్ స్టీల్ ప్యాలెస్, ఓల్డ్ కలెక్టరేట్ రోడ్డులో గల మంగళవారం మాజీ నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, హుడా డేట్స్ మరియు నట్స్ షాప్ నిర్వాహకులు మహమ్మద్ సల్మాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొదటిసారిగా హుడా డేట్స్, నట్స్ షాపు నిర్వాహకులను అభినందించారు. మారుతున్న జీవన శైలి విధానంలో ప్రస్తుత కాలం డయాబెటిస్, గుండె, మొదలైన రోగాలకు తమ శరీరాలు నిలయాలుగా మారుతున్నాయి.అందుకు భిన్నంగా పౌష్టిక ఆహార పదార్థాలను స్వీకరించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చు అని తెలిపారు. మంచి నాణ్యత, రుచి, మరియు తాజాగల డ్రై ఫ్రూట్స్ లో అనేక రకాల ప్రోటీన్స్, విటమిన్స్, ఐరన్, ఫైబర్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి, వాల్ నట్స్ ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు లభిస్తాయి. ఎండు ద్రాక్ష వలన మూత్ర నాల ఆరోగ్యాన్ని కాపాడతాయి, ఈ యొక్క షాపులో డేట్స్, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, పప్పు, ఎండు ద్రాక్ష, మరియు అంజీర మొదలైన డ్రై ఫ్రూట్స్ లభించునని తెలిపారు. ఈ అవకాశం పట్టణ, గ్రామీణ ఆరోగ్య శ్రేయోభిలాషులు, కస్టమర్లు, సద్వినియోగం చేసుకొని హుడా డేట్స్,నట్స్ తో ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ ఖాజర్, మహమ్మద్ ఖయ్యూం, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# శుభ్రత తో పాటు భద్రతకు బాటలు రహదారీ వెంట పిచ్చి మొక్కలు తొలగించిన నూతన సర్పంచులు



**తుంగతుర్తి, జనవరి 20,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని పలు గ్రామాల్లోకి వెళ్లే రోడ్లకు రెండు వైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాల బారిన పడకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచులు వాటిని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామ సర్పంచ్ చింత కుంట్ల మనోజ్ చెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనోజ్ మాట్లాడుతూ...రోడ్లపై ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా శుభ్రత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి పనులు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## 5,000 ఆర్థిక సహాయం అందజేత మల్లెల ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్



**ఆలేరు జనవరి 20( ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో 12వ వార్డు కొత్త పదో వార్డులో ఎలుగల పెద్దులు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మల్లెల ఫౌండేషన్ చైర్మెన్ కాంటెస్ట్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరిమర్శించి 5000 రూపాయలు అధిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొన్ని మల్లేష్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తయ్య పార్థివ దేహానికి నివాళులు

ఆలేరు జనవరి 20( ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సిద్ధిరాములు తండ్రి సత్తయ్య మంగళవారం మరణించడంతో వారి పార్థివ దేహానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలను వేసి నివాళులర్పించరూ. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెలు కూల గొట్టాలనడం సరికాదు





## ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించిన తుంగతుర్తి బిఆర్ఎస్ మండల కమిటీ

తుంగతుర్తి, జనవరి 20,(ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజ్యాంగపరమైన హోదాలో ఉండి ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మలను కూల్చండి అని మాట్లాడడాన్ని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బీఆర్ఎస్ పార్టీని దిమ్మెలు కూలగొట్టాలని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా దిగజారడమేనని విమర్శించారు. తెలంగాణలో కనుమరుగైన టీడీపీ, చంద్రబాబుపై ప్రేమ వలకబోసే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలిచిన అక్కసుతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో చేసే చర్యలు ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా కేసీఆర్, కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్, దుర్గయ్య, గోపగాని రమేష్, గోపగాని శ్రీనివాస్, వెంకన్న, నల్లబెల్లి వెంకన్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్యా లెండర్ ఆవిష్కరణ.



**నడిగూడెం, జనవరి 20, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మండల సమన్వయ కమిటీ సభ్యులు గార్ల పాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. తదనంతరం వారు మాట్లాడుతు రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావటం కాయం అని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు చోట్ల తెలంగాణ పార్టీ విజయం పొందడం చాలా సంతోషం కర విషయం అని అన్నారు. అలాగే కోదాడ లో లాకప్ డెత్ అయినా టువంటి కర్ల రాజేష్ మృతిపట్ల,వారి కుటుంబానికి తగిన న్యాయం జరగాలి అని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెలఇరవై నాలుగున నిరసన సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున పెద్ద సంఖ్యలో తెలంగాణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలపార్టీ ఉపాధ్యక్షులు నారాయణ రావు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బడేటి శ్రీనివాస్,వార్డ్ నెంబర్ నెమ్మాది సురేష్, బాల మల్లు,గంగాధర్, నాగరాజు, రియాజ్, వెంకన్న మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి . సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం, జనవరి 20, ప్రజా జ్యోతి:**

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ నిర్వాహకులను కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి నాయక్,ఈసీ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజు,గుండు మహీంద్ర ప్రసాద్,కాసాని గోపినాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,పల్లపు శ్రీను,గుండు చిన్న శ్రీను,యలక సంజీవ రెడ్డి,మౌలాన,తరుణ్ రెడ్డి, టిఏ అంజిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు లక్ష్మి, అలివేలమ్మ,శ్రీలేఖ,నాగలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు..



# మాదకద్రవ్యాల మాయలో ఉంటే భవిష్యత్ కు బంగం

## సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్

**కోదాడ రూరల్. జనవరి 20( ప్రజాజ్యోతి)**



జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామంలో గంజాయి మాదక ద్రవ్యాల వాటి వినియోగాన్ని అరికట్టడానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఏర్పాటుచేసిన కళాజాత సమావేశంలో గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలను జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. దీనికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం. మాదకద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయి.మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని, మాదక ద్రవ్యాలు వినియోగిస్తే సొసైటీలో ఉనికి కోల్పోతారని సంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్. జిల్లా ప్రధాన కార్యదర్శి. పల్లెల రాము. జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్ లు అన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యం పథకాలను ప్రజల చెంతకు చేరేలా కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు గడ్డం ఉదయ్,మాగి శంకర్, గంట బిక్షపతి, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కొొందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భర్తలకు బదులు భార్యలు..!

## రిజర్వేషన్లు కలసిరాని వార్డుల్లో పోటీకి సిద్ధం

## పక్క వార్డుల్లో పోటీ చేస్తే అంతర్గత వ్యతిరేకత

## ప్రజాదరణ ఉన్న నాయకులకే టికెట్

## ప్రధాన పార్టీల ఇంటెలిజెన్స్ సర్వే

**హాలియా,జనవరి20(ప్రజా జ్యోతి)**

రిజర్వేషన్లు కలసిరాక పతుల స్థానంలో సతులు బరిలోకి రావలసిన పరిస్థితి నెలకొంది.పక్క వార్డుల్లో పోటీ చేస్తే పార్టీలో అంతర్గత వ్యతిరేకత పెరుగుతుందనే సందేహం ఆశావాహుల్లో కనిపిస్తోంది.ప్రజా ధారణ ఉన్న నాయకులకు పార్టీల టికెట్లు ఇవ్వాలన్న ఆలోచన కొనసాగుతుంది.ప్రధాన పార్టీలు ఇంటెలిజెన్స్ సర్వేలతో విజేతలను అంచనా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రేపో మాపో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున రిజర్వేషన్ల మార్పులు తారుమారు చేశాయి.కొందరు నాయకులు తమ సొంత వార్డులో పోటీ చేయాలని భావించిన రిజర్వేషన్ల మార్పుల కారణంగా ఓటు వేయాల్సిన వార్డే మారిపోవడం వారు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యగా మారింది.ఫలితంగా తమకే ఓటు వేసుకోలేని పరిస్థితి ఏర్పడడంతో ఆశావాహుల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తుంది.గెలుపు గుర్రాల కోసం ఇంటలిజెన్స్ సర్వేరాజకీయంగా పక్క వార్డుల్లో పోటీకి దిగితే సొంత పార్టీలోనే వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం ఉందనే భావన ఆశావాహులను మరింత సందిగ్ధంలోకి నేడుతోంది. మరోవైపు మహిళ రిజర్వేషన్లు సగం ఉండడంతో అనేకమంది నాయకులు తమ స్థానంలో భార్యలను బరిలోకి దించే ప్రయత్నాలు ప్రారంభించారు. కొన్ని వార్డుల్లో ఇప్పటికే వ్యూహరచనలు ప్రారంభమయ్యాయి.ప్రధాన రాజకీయ పార్టీలు అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ అంతర్గతంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశాయి.పార్టీల అధిష్టానాలు ఆశావాహుల పేర్లను సేకరించడమే కాకుండా సైలెంట్ గా గెలిచే అవకాశాలపై కూడా సొంతంగా ఇంటలిజెన్స్ సర్వేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండగా ఫిబ్రవరి 12 లేదా 14 న పోలింగ్ జరుగుతుందన్న అంచనాలతో పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసే దిశగా కదులుతున్నాయి.వార్డుల వారిగా స్వతంత్రులపై గురిపార్టీలకతీతంగా ఆయా వార్డులలో ప్రజాదారణ ఉన్న స్వతంత్రులను కూడా పరిగణలోకి తీసుకుంటూ టికెట్లు ఇవ్వాలన్న ఆలోచన కొన్ని పార్టీల్లో కనిపిస్తుంది.ముఖ్యంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా నందికొండ మున్సిపాలిటీలలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ లు వ్యూహరచన చేస్తున్నాయి.స్థానిక రాజకీయాలను కుదిపేసిన ఈ నేపథ్యంలో పార్టీల వ్యూహాలు అభ్యర్థుల ఎంపిక స్వతంత్రుల ప్రభావం ఇవన్నీ కలిపి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మార్చనున్నాయి.



# రోడ్డు భద్రతే లక్ష్యం

## ప్రతి పౌరుడు నియమాలు తప్పక పాటించాలి: ఎస్సై క్రాంతి కుమార్



తుంగతుర్తి, జనవరి 20,(ప్రజా జ్యోతి):రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు సూచనలతో అరైవ్.. ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ కట్టుకోవాలని సూచించారు.అధిక వేగం, మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలను గౌరవించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని ప్రజలను హెచ్చరించారు. ప్రమాదం సంభవించగానే మొదటగా స్పందించి ప్రాణాలు కాపాడిన వారికి రాష్ట్ర పోలీస్ శాఖ రూ.25000 వేల ప్రోత్సాహక నగదు ఇవ్వనున్నట్లు ప్రకటించిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయలక్ష్మి, రాంబాబు, రాజు బుచ్చి రాములు, తో పాటు జర్నలిస్టులు,వాహనదారులు, స్థానిక ప్రజలు పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే సంకల్పం వ్యక్తం చేశారు.

# యాదాద్రి బస్సు డిపో మేనేజర్‌కు వినతిపత్రం

**వచ్చే నెల 5 నుంచి బస్సుల నిర్వహణకు హామీ**

మోత్కూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం నుండి పనక బండపుల్లాయిగూడెంకూరెళ్లతుక్కాపురం మీదుగా ఒక బస్సును, అలాగే పల్లెర్ల మీదుగా వలిగొండ భువనగిరి?హైదరాబాద్ వరకు మరో బస్సును నడిపించాలని కోరుతూ పనకబండ గ్రామ సర్పంచ్ రేణుక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యాదాద్రి బస్సు డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పొన్నెబోయిన రమేష్, మండల నాయకులు గజ్జి మల్లేష్, బత్తిని ప్రభాకర్, పుల్లాయిగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగం, కూరెళ్ల సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, తుక్కాపురం సర్పంచ్ సంగపాక శ్రీవాణి మత్యగిరి, కూరెళ్ల మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్యతో పాటు ఉపసర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ అంశంపై స్పందించిన డిపో మేనేజర్, ప్రస్తుతం సమ్మక్క?సారక్క జాతర సందర్భంగా బస్సులు నడుస్తున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని, అయితే వచ్చే నెల 5వ తేదీ నుంచి కోరిన మార్గాల్లో బస్సులు నడిపిస్తామని హామీ ఇచ్చారు.



# పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన పసునూరి చంద్రారెడ్డికి సీపీఐ(ఎం)తో ఎలాంటి సంబంధం లేదు

**మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు**

**మోత్కూరు జనవరి 20 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ, తన సొంత నిర్ణయాలతో సీపీఐ(ఎం) పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించిన పసునూరి చంద్రారెడ్డికి సీపీఐ(ఎం) పార్టీతో ఎలాంటి సంబంధం లేదని మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు స్పష్టం చేశారు. ఆయన మోత్కూర్‌లో పత్రికా



ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మోత్కూర్ మండలంలోని రాగిబావి గ్రామ శాఖ అభిప్రాయం గానీ, మండల సీపీఐ(ఎం) పార్టీ అనుమతి గానీ లేకుండా, పార్టీ సభ్యత్వం కూడా లేని తన భార్యను రాగిబావి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం తీవ్రంగా తప్పుపట్టదగిన చర్యగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఏనాడు పార్టీ కార్యక్రమాల్లో గానీ, ప్రజా ఉద్యమాల్లో గానీ పాల్గొనని కారణంగా, గత కొంతకాలంగా పసునూరి చంద్రారెడ్డిని పార్టీ దూరంగా ఉంచిందని ఆయన వెల్లడించారు. పార్టీ విధానాలు, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారితో సీపీఐ(ఎం)కు ఎలాంటి సంబంధం ఉండదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మహిళలకు అండ ఐద్వా జెండా

భువనగిరి రూరల్, జనవరి 20(ప్రజాజ్యోతి)మహిళల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ మహిళలకు అండగా,ఉంటూ ముందుండి పోరాడుతుంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అని మండల అధ్యక్ష కార్యదర్శులు రాసాల నిర్మల కొండమడుగు నాగమణి తెలియజేసినారు.మంగ ళవారం,భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల,25వ తేదీన ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా హైదరాబాదులో జరుగుతున్న బహిరంగ సభలో,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ నాటు వేస్తున్న వ్యవసాయ కూలీ మహిళల దగ్గర ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల,నాగమణి మాట్లా డుతూ సమాన పనికి సమాన వేతనం కోసం,విద్య కూడా మహిళలకు అందించాలని బాల్య వివాహాలు నిషేధిం చాలని,పురుషులతో పాటు స్త్రీలకు ఆస్తి హక్కు ఉండాలని,వరకట్నం వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, గృహహింస నిరోధక చట్టం ఉండాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, మహిళా కమిషన్లు ఏర్పాటు చేయాలని పోరాడి విజయము సాధించింది ఐద్వా అని వారు తెలిపారు.అలాగే ఈ నెల 25వ తేదీన నిర్వహించె సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు అనంపట్ల బాలమణి గ్రామానికి సంబంధించిన మహిళలు రాసాల ధనమ్మ, రాసాల మమత,కోయగూరి హంసమ్మ చిక్కుల పుష్పమ్మచిక్కుల భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు



# ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలి



నాంపల్లి, జనవరి,20(ప్రజా జ్యోతి):అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల బహిరంగ సభను జనవరి 25నుంచి 28వరకు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని (ఐద్వా)మండల ప్రధాన కార్యదర్శి కోరే లలిత పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాంపల్లి లో ఐద్వా కరపత్రల ఆవిష్కరణ చేశారు. ఆమె మాట్లాడుతూ యువతీ?యువకులు దేశ భవిష్యత్తు భరించాల్సిన బాధ్యత ఉన్నదని, వారికి సరైన మార్గనిర్దేశం కోసం మహిళా సంఘం వివిధ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. విద్యపై దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలు?మద్యపానం వంటి చెడు అలవాట్లను విడనాడాలని యువతకు పిలుపునిచ్చారు.మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక వ్యాధులే కారణమని పేర్కొంటూ, ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలకు కేంద్ర ప్రభుత్వం 33శాతం మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని పేర్కొంటూ వెంటనే చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా యువత కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఇతర ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత, పంచాయతీ కార్మికులు మరియమ్మ ఈరమ్మ, రాములమ్మ, పార్వతమ్మ, నాగమణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

**హాలియా,జనవరి20(ప్రజా జ్యోతి)**

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని హాలియా పట్టణంలో మంగళవారం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన సామూహిక పారాయణం జరిగాయి.కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు నిర్మలాదేవి ప్రధాన కార్యదర్శి నీలా ఉష, కోశాధికారి నీల పద్మ,రీజియన్ సెక్రటరీ కుక్కడపు ఝాన్సీ,లక్ష్మి వీరమల్ల కళావతి,చిట్టిప్రోలు పద్మ, చార్టెడ్ ప్రెసిడెంట్ గార్లపాటి శోభ తేలప్రోలు సుధారాణి,సముద్రాల రాణి గార్లపాటి శోభారాణి,గంధం



ధనలక్ష్మి,వాసవి క్లబ్ అధ్యక్షుడు కేస శేఖర్,కోశాధికారి చిట్టిప్రోలు సురేందర్,వాసవి క్లబ్ ఆర్గాన్ చైర్మన్ కొత్తూరు రామయ్య,వైస్ ప్రెసిడెంట్ సముద్రాల అరవింద్, జిల్లా ఇన్చార్జ్ బచ్చు సతీష్, కొండూరు శోభన్ బాబు,రీజియన్ చైర్మన్ గంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి.

**నడిగూడెం, జనవరి 20, ప్రజా జ్యోతి:**

నియోజకవర్గవ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న భౌతిక దాడులు, అక్రమ కేసులు మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 24- (శనివారం) నాడు కోదాడ పట్టణ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి ప్రకటించారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయులతో మాట్లాడుతూ? దళిత యువకుడు కర్ల రాజేష్‌ను పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలకు గురిచేసి, అతని మృతికి కారణమైన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి అని, బిఆర్ఎస్ కార్యకర్తలపై అధికార పార్టీ దాడులు చేస్తూ, తిరిగి వారిపైనే అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని?డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ: కోదాడలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇచ్చి, డబుల్ బెడ్రూం ఇళ్లను స్వాధీనం చేయాలి అని: కోదాడ పెద్ద చెరువు ఆక్రమణల పేరుతో నోటీసులు ఇచ్చి పేదలను ఇబ్బంది పెట్టడం సరికాదు అని వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని?మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ నిరసన కార్యక్రమానికి నడిగూడెం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులు మరియు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరెడ్డి, బోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, కాసాని సతీష్, పోలంపల్లి వెంకన్న, ఎస్.కె. జానీ పాషా, కురాకుల కృష్ణమూర్తి, బడుగుల వెంకటేష్, బడేటి శ్రీనివాస్, పోటు ప్రసాద్, కాసాని సతీష్, సురేందర్ రెడ్డి జలీల్ , గుండు శీను మేకల వీరబాబు, కాసాని ఉపేందర్, ఏకో నారాయణ, ఎస్.కె. బుడ్ సాహెబ్, పోలిబోయిన నాగరాజు, గునుగుంట్ల నరేష్ దున్న రవి నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన

**నడిగూడెం ,జనవరి 20 ,ప్రజా జ్యోతి:**

రోడ్డు భద్రతా ఉద్యమంలో భాగంగా వాహనదారులు ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరాలంటే వాహనదారులు సురక్షిత ప్రయాణం చేయాలని హెడ్ కానిస్టేబుల్ అప్పారావు అన్నారు. మంగళవారం మండల విలేకరులు , ప్రజాప్రతినిధులుపోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విలేకరులు బుస్సా మహేష్, ఎండి అఫ్జల్ మాట్లాడుతూవాహనాలు నడిపేటప్పుడు వేగంగా వెళ్ళవద్దు అని రోడ్డుపై ఉన్న సూచిక బోర్డులను గమనించాలని కోరారు. అతివేగం వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు, ఇటీవల సూర్యాపేటలో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు చిన్న తప్పిదం వల్ల( సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల) మరణించారని గుర్తు చేశారు బ్లాక్ స్పాట్స్ వద్ద పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని నిత్యం ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు




జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ప్రతాపరెడ్డి, శ్రీనివాస్, విలేకరులు తంగేళ్ల లింగయ్య, మందుల రాంబాబు, ఉపేందర్, నోముల బుచ్చయ్యతో పాటు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శీను, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, బొల్లం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి  చెక్కుల పంపిణీ.

నూతనకల్. జనవరి 20 (ప్రజా జ్యోతి):సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో 16 మంది లబ్ధిదారులకుగాను 5,51,000 రూపాయల చెక్కులను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బక్క హేమ్లా  తండా సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన వెంకన్న,బొల్క మల్లయ్య,వీరబోయిన ఎర్రయ్య, గుగులోతు వీరన్న,సానబోయిన



శంకర్,వేల్పుల నాగయ్య,బొల్క గురప్ప తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పిలయిపల్లి అభివృద్ధిపై ఐఏఎస్ అధికారి ప్రశంసలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని పిలయిపల్లి గ్రామాన్ని బీహార్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ సెక్రటరీ ఆదిత్య ప్రకాష్ ఐఏఎస్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్ తదితర ప్రభుత్వ అభివృద్ధి పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ డిప్యూటీ కమిషనర్ (పంచాయతీరాజ్), విష్ణు వర్ధన్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి, సురేష్ అడిషనల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, డీఎల్పీఓ ప్రతాప్ నాయక్, ఎంపీఓ మజీద్, సర్పంచ్ పెరుమల మహాలక్ష్మి, ఉప సర్పంచ్ బందరపు లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ భారత్ దిశగా చారిత్రాత్మక అడుగు

గరిడేపల్లి,జనవరి 20(ప్రజా జ్యోతి):వికసిత్ భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల బిక్షమయ్య పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో విలేఖర్లల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ –



గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవక మిషన్ (గ్రామీణ్) (వీబీ–జీ రామ్ జీ) చట్టం, 2025 ద్వారా ప్రజలకు 100 రోజుల నుండి 120 రోజులుగా పెంచడం హర్షనీయమం అని అన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు.మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా అభివృద్ధి జరుగుతున్నా కానీ భారతీయ జనతా పార్టీపై అబద్ధ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజలు కాంగ్రెస్,కమ్యూనిస్ట్ పార్టీ మాటలు నమ్మే రోజులు పూర్తయ్యాయి అని ఆయన అన్నారు.ఇప్పటికైనా నిజాలు చెప్పాలని,రాష్ట్ర పార్టీపై కొట్లాడటం కంటే,కేంద్రం ఇచ్చే నిధులు గ్రామ పంచాయితీ, మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు,సహకార సంఘాలు, వైద్య,విద్యా కార్యక్రమాలకు సక్రమంగా చేరేలా పోరాడాలని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చిత్తలూరి సోమయ్య,ఓన్ నేషన్ ఓన్ ఎలక్షన్ మండల కన్వీనర్ అనంతు గురువయ్య గౌడ్, సుందరి రమేష్,నర్సింగ్ నాగ సైదులు,కంపాటి రాజు,నాయకులు  అభిమానులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపల్ బరిలో ఏనుగు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):**



మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేయనుందని మండల అధ్యక్షులు మీసాల సైదులు తెలిపారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో బీఎస్పీ



రిజిస్ట్రేషన్ పూర్తవడంతో పార్టీ గుర్తు ఏనుగుతో ఎన్నికల్లో పోటీ చేయడం చారిత్రాత్మక పరిణామమని అన్నారు.ప్రజా సమస్యలే అజెండాగా ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేస్తూ, గత పాలనలో బిఅరెస్ అవినీతిపై, మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీఎస్పీ అధ్యక్షులు గంధమల్ల లింగస్వామి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో బిసిలకు జనాభా నిష్పత్తి ప్రకారం 56.7 శాతం టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు బండారు జహంగీర్ పాల్గొన్నారు.

## నియోజకవర్గం స్థాయి కబడ్డీ పోటీల్లో నాంపల్లి జట్టు విజయం

**ద్వితీయ స్థానంలో నిలిచిన బోయగూడెం జట్టు**

**నాంపల్లి,జనవరి,20(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రేరణతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సంసాద్ కబడ్డీ పోటీలను మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ పోటీలలో నాంపల్లి జట్టు ప్రథమ స్థానంలో, బోయగూడెం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన విజేతలకు నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోగుల వెంకట రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నరసింహ,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్, ఉపసర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య, మల్లపురాజుపల్లి సర్పంచ్ మనిమల శ్రీశైలం, చిట్టెంపాడు సర్పంచ్ కోరే దేవి సైదులు, తిరుమలగిరి సర్పంచ్ ఇరిగి రాణి వెంకటయ్య, చిట్టెంపాడు ఉపసర్పంచ్ అమరావతి యాదయ్య, పెద్దాపురం సర్పంచ్ పల్లె వెంకటేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి ,బిజెపి జిల్లా నాయకులు సోమ నరసింహ, బీజేవైఎం అధ్యక్షులు నాంపల్లి సతీష్, బీజేవైఎం నాయకులు కామిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పోలగోని శ్రీకాంత్, ఫంగ ఈశ్వర్, నలిమెల నరేష్, సింగారపు గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీ పనులు పూర్తి చేయాలి.. డిఆర్డిఓ నాగిరెడ్డి



ఆలేరు జనవరి 20( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం మండల ఏపీఓ అరుణకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ముమ్మరంగా చేయించాలని నర్సరీ పనులు పూర్తి చేయాలని గ్రామంలో మంజూరు అయిన పశువుల షెడ్డు గొర్రెల షెడ్డు , నాడెఫ్ కంపోస్ట్ షెడ్డు, అజోల, కోళ్ల షెడ్డు త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏపీవో అరుణాదేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియ, టెక్నికల్ అసిస్టెంట్ మానస, సి ఓ లక్ష్మి, సరళ, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి లావణ్య ప్రాణం తీసిన పతంగి



నాంపల్లి,జనవరి,20(ప్రజాజ్యోతి):మండలంలోని నేరళ్లపల్లి గ్రామం నందు సంక్రాంతి పండుగ నాడు ఎడ్ల శ్రీను కూతురు లావణ్య పతంగి ఎగరవేస్తూ ప్రమాదవశాత్తు కింద పడడంతో గాయపడి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గఫ్ఫార్ చిన్నారి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, గొర్ల అంజయ్య షేక్ జానీ, పల్లే క్షేత్రయ్య, మేకల రాజు, మాద వెంకటేష్ ,ఆక నరసింహ, బచనబోయిన కొండలు, వంగూరి సైదులు, చాంద్ పాషా, హుస్సేన్, నక్కనవోని కొండలు, నర్సమ్మ, రాములు, మారయ్య, శ్రీశైలం,ఉన్నారు.

### శివాలయ వార్షికోత్సవ ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

హాలియా,జనవరి20(ప్రజా జ్యోతి)ఈనెల 25,26 తేదీల్లో హాలియా పట్టణంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా మంగళవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి చేతుల మీదుగా కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు మాట్లాడుతూ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఇట్టి ఉత్సవాలను భక్తులు జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,పొదిల కృష్ణ,పిల్లి ఆంజనేయులు,కార్యవర్గ సభ్యులు పుట్టా శ్రీనివాస్,నాగరాజు, రమణారెడ్డి పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు

**-365 స్వయం సహాయక సంఘాలకు 1,36,62,586 రూపాయల చెక్కులు అందజేత**
**-దివ్యాంగులకు 1.09 కోట్ల రూపాయల వ్యయం చేసే దివ్యాంగుల పరికరాలు అందజేత**
**-రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్ నగర్, జనవరి 20 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వం మహిళా సంక్షేమంలో భాగంగా మహిళ సంఘాలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్ నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వడ్డీ లేని రుణాలలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 365 స్వయం సహాయక సంఘాలకు 1,36,62,586 రూపాయల చెక్కులను అందజేశారు. అంతేకాక సూర్యాపేట జిల్లాలోని 109 మంది దివ్యాంగులకు 1.09 కోట్ల రూపాయల వ్యయం చేసే దివ్యాంగుల పరికరాల మంజూరు అవ్వగా కోదాడ, నియోజకవర్గంలకు చెందిన 50 మందికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత మహిళలతో పాటు పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేస్తున్నదన్నారు. దివ్యాంగులు ట్రై సైకిల్స్, మోటర్ స్కూటీలు, లాప్ టాప్ లను ఇస్తున్నామని హుజూర్ నగర్ లో ఇంకా ఎక్కువ సంఖ్యలో పరికరాలు అవసరం అయితే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అర్హత ఉన్న వారందరికీ పరికరాలు ఇస్తామన్నారు. హుజూర్ నగర్ లో 912 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల కింద 272 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి కింద 785 సంఘాలకు 32 కోట్లు 60 లక్షలు, స్వయం ఉపాధి కింద 127 సంఘాలకు 1. 90 కోట్ల రూపాయల రుణాలను అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 7836 చీరలను పంపిణీ చేస్తున్నామని ఈనెల 22 న ఇంకా అవసరమైన వారందరికీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేయనున్నట్లు మంత్రి తెలిపారు. హుజూర్ నగర్ అభివృద్ధిలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపట్టామని ప్రత్యేకించి వైద్య సహాయం అవసరమైన వారికి అవసరమైన 461 మందికి కోటి 92 లక్షల రూపాయల చెక్కులను నేడు పంపిణీ చేశామని, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటి వరకు 21 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని, రామస్వామి గుట్ట దగ్గర ఉన్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తామని, ఇల్లు అవసరమైన వారు రెండు రోజుల్లో దరఖాస్తుల సమర్పించాలని మంత్రి కోరారు. హుజూర్ నగర్లో డిగ్రీ, జూనియర్ కళాశాలలో నిర్మాణం, ఆసుపత్రిలో సిటీ స్కాన్, డయాలసిస్, బ్లడ్ బ్యాంకు వంటివి ఏర్పాటు చేశామని, నాగార్జునసాగర్ కింద ఇప్పటి వరకు పండించని విధంగా రెండేళ్లలో అత్యధిక పంట పండించడమే కాకుండా ఎం ఎస్ పి కి అత్యధిక ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 13,500 కోట్ల రూపాయల వ్యయంతో 3.17 కోట్ల మందికి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యాన్ని ఇస్తున్నామని, హుజూర్ నగర్ లో 123 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల మంజూరు అయిందని ఈనెల 23 న రాష్ట్ర గవర్నర్ ద్వారా వ్యవసాయ కళాశాల శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మహిళా సంక్షేమంలో భాగంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించడం జరిగిందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తీస్తున్నామని, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డ్, విద్య,వైద్యం,రహదారులను ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించి 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 28 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్ నిర్మించానని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆదాయాన్ని సమకూర్చుకొని అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తున్నదని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఇచ్చే పరికరాల ద్వారా వారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ కే నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా దేశ్ ముఖ్, ఆర్డిఓ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్, కోతి సంపత్ రెడ్డి, గూడెపు శ్రీనివాస్, అజీజ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.







# మిగిలిన మూడేళ్లు కాదు.. వచ్చేది కాంగ్రెస్

## ఆలేరును తెలంగాణలో మోడల్గా మారుస్తాం మహిళల అభివృద్ధికి పెద్దపీట బంగారు తెలంగాణలో బాగుపడింది కేసీఆర్ కుటుంబమే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆలేరు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



మున్సిపాలి ఎన్నికలలో ఆలేరు మున్సిపాలిలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్లో మహిళా పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో




అభివృద్ధి చేసే పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు. ఆలేరు మండలంలో 10 కోట్లతో 200 ఇండ్లు మంజూరు చేసి అవి పూర్తి చేసేందుకు ప్రభుత్వం సహకరించిందన్నారు. కెసిఆర్ కుటుంబం బంగారు తెలంగాణ అని చెప్పి బ్రష్టు తెలంగాణ చేసిందన్నారు. ఆడపడుచులు అమ్మగారింటికి పోవాలన్న ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇప్పటికీ 10వేల కోట్లు ఆర్టీసీకి ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వాలు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తారని మోసం చేసిన మాట నిజం కాదా అన్నారు. ఇప్పుడు ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇప్పటికీ ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు అకౌంట్ లో పడ్డాయి అన్నారు. తొందర్లోనే మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఆలేరు మున్సిపాలిలో ఇప్పటికి 180 ఇండ్లు కట్టించమన్నారు . తొందరలోనే ఆలేరు మున్సిపాలిటీకి 200 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు సోనియాగాంధీ అవకాశం ఇస్తే కెసిఆర్ కుటుంబం బాగుపడది అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికి ఇచ్చిందన్నారు. ఆలేరు మున్సిపాలి కేంద్రంలో ఒక్క సీసీ రోడ్డు బిఆర్ఎస్ ప్రభుత్వం వేయలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు సంవత్సరాలలో సిసి రోడ్డు మంజూరు చేసి పూర్తి చేసామన్నారు. ప్రతి గ్రామానికి కల్వర్టులు ఉన్న సమాచారం తెలుసుకొని వాటిని పూర్తి చేసామన్నారు. తొందరలోనే పటేల్ గూడెం రోడ్డు కూడా మంజూరు చేస్తామన్నారు. మహిళలు రోజు తిరుగుతున్న ఆర్టీసీ బస్సులకు ఇప్పటివరకు పదివేల కోట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నదన్నారు. ప్రతి ఇంట్లో విద్యుత్ సరఫరా ఉత్పత్తి ఉచితం అన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో వెలుగులు చూపేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. అనంతరం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఐలయ్య మాట్లాడుతూ మన జిల్లాకు వరాలు కురిపించే వ్యక్తి అనంతరం కొండంత అండ కోమటిరెడ్డి వెంకన్న అన్నారు. నేను అడిగిన వెంటనే ఆలేరుకు వరాలు కురిపించే వ్యక్తి వెంకటరెడ్డి అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తున్నామంటే ఆ విజ్ఞత వెంకటరెడ్డికి ఉందన్నారు. ఆలేరు మున్సిపాలిటీ పీరియడ్లో మున్సిపాలిటీలో కోట్లలో అవినీతి జరిగిందన్నారు. దళితుల భూములు కబ్జా అయ్యాయని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్టీని గెలిపించి జండా ఎగురవేయాలి అన్నారు. అందుకు మద్దతుగా ప్రతి మహిళ




ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. గత ప్రభుత్వం మహిళలు విమర్శించిందని వివరించారు. ఆలేరును తొందరలోనే రెవిన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. బాదురుపేటను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. 12 కు 12 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలనే దృఢ సంకల్పంతో గత రెండు సంవత్సరాలు నుండి మెప్మా ద్వారా శ్రీ శక్తి మరియు స్త్రీల యొక్క ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలన్నారు . ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా 375 మహిళా సంఘాలకు 78,87,160 రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ బ్యాంకులు మరియు శ్రీ విధి వారి సహకారంతో 179 సంఘాలకు 15,29,00,000 లు బ్యాంకు లింకేజీ చెక్కులు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, డిఆర్డిఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మండల తాసిల్దార్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, టౌన్ అధ్యక్షుడు ఎ జస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, మార్క్, ముదిగొండ శ్రీకాంత్, చింత కింది మురళి, అంగిడి ఆంజనేయులు, పాము అనిత, లోకేష్, మల్లెల శ్రీకాంత్, సాగర్ రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు




# కర్ల రాజేష్ కుటుంబానికి అండగా ఉంటాం

కర్ల రాజేష్ కుటుంబానికి ఈడబ్ల్యూఎస్ సొసైటీ పరామర్శ



కోదాడ టౌన్, జనవరి 20 ( ప్రజా జ్యోతి): సమాజంలో అట్టడుగు అణగారిన వర్గాల వారికి ఈ డబ్ల్యూ ఎస్ సొసైటీ అండగా ఉంటుందని ఆ సంస్థ వైస్ చైర్మన్ శ్రీనివాస్ బహదూర్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ తల్లి లలితమ్మను పరామర్శించి రాజేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఇటువంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమన్నారు. సొసైటీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి ఫోన్లో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు నిర్భాగ్యులకు ఆర్థిక సహకారం అందించి అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జనరల్ సెక్రటరీ ప్రమోద్ మహరాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ కాజా మొయినుద్దీన్, గంధం యాదగిరి, శ్రీకాంత్ పగిడిపల్లి ప్రేమ్, భాస్కర్, పంది కళ్యాణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉప కేంద్రానికి భూమి పూజ

## రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు జనవరి 20 ప్రజా జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని రోడ్లు మరియు



భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఎస్సీ సురేష్, సిఈ బాలస్వామి, డి ఈ వెంకటేశ్వర్, ఏఈ సాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పారినందు భాస్కర్, గ్రామ సర్పంచ్ సిద్దులు, మాజీ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, అంబాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ప్రాణ రక్షణకు హెల్మెట్ అత్యంత కీలకమైన సాధనం

### మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### నల్లగొండ లో రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు

**నల్లగొండ జనవరి 20 (ప్రజా జ్యోతి )**





ప్రాణ రక్షణకు హెల్మెట్ అత్యంత కీలకమైన సాధనం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, యువత, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా పరిధిలో గత సంవత్సరం నమోదైన గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 900 నుంచి 950 వరకు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, అందులో దాదాపు 360 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల్లో సుమారు 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా, వారిలో హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఎక్కువగా ఉంటుందని, హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన సాధనమని స్పష్టం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి అంశాలను ఎస్పీ వివరించారు. ఇవన్నీ నియంత్రిస్తే ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకముందే వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే కేవలం డ్రైవర్‌కే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే తాము సురక్షితంగా ఉండటమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారవుతామని అన్నారు. పోలీసులు శిక్షించడానికి కాదు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ అవగాహనా సదస్సులో రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తక్షణ ప్రాథమిక చికిత్సలో భాగంగా డాక్టర్ ద్వారా సీపీఆర్ పై అవగాహన కల్పించారు. ప్రమాదరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్‌బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివారెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బి సీఐ రాము, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, టూ టౌన్ ఎస్సై సైదులు, రూరల్ ఎస్సై సైదా బాబు,ఆర్టీసీ డియం డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజాతీర్పు తర్వాత కూడా మారని తీరు

### గ్రామాల్లో చిల్లర రాజకీయాల పర్వం: కొప్పుల జైపాల్ రెడ్డి

**మునగాల, జనవరి 20 (ప్రజా జ్యోతి):**

గ్రామాల్లో చిల్లర రాజకీయాలు, అనవసర గొడవలు సృష్టిస్తూ ప్రజల ప్రశాంతతను భంగం చేస్తున్నది మాజీ ఎమ్మెల్యే బొల్లం



మల్లయ్య యాదవ్ అని కాంగ్రెస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం మునగాల మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు.కోదాడ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల చేత ఘోర పరాజయం పొందిన బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ సుమారు రెండున్నర సంవత్సరాల పాటు ప్రజలకు ముఖం చాటేశారని, రాజకీయంగా పూర్తిగా అప్రాసంగికుడిగా మారిన తర్వాత కూడా తన ఉనికిని చాటుకునేందుకు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.మండలంలో సస్యశ్యామలంగా, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఉద్దేశపూర్వకంగా గొడవలు రెచ్చగొట్టడం, అధికార పార్టీ నాయకులపై అబద్ధపు ఆరోపణలు మోపించడం, స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డిపై ఆధారరహితమైన, ఇష్టానుసారమైన విమర్శలు చేయడం అత్యంత ఖండనీయమని జైపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కోదాడ నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే ప్రజాతీర్పు రూపంలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు గట్టి గుణపాఠం చెప్పారని, అయినా ఆయన తీరు మారకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాజకీయంగా ఓడిపోయిన అసహనాన్ని గ్రామాలపై, అమాయక ప్రజలపై తీర్చుకోవడం మానుకోవాలని ఆయన కఠినంగా హెచ్చరించారు .ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం, సత్తా లేని నాయకులే ఇలాంటి చిల్లర రాజకీయాలకు దిగుతారని విమర్శించిన జైపాల్ రెడ్డి, ఇకనైనా మాజీ ఎమ్మెల్యే తన తీరు మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన రాజకీయ సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ లాకప్ డెత్‌పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ డిమాండ్

మునగాల, జనవరి 20 (ప్రజా జ్యోతి):కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ చిలుకూరు మండల పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలకు గురై కస్టోడియల్ డెత్‌కు కారణమైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ డిమాండ్ చేశారు.మునగాల మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా మిత్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నవంబర్ 16న కర్ల రాజేష్ మృతి చెందినప్పటికీ రెండు నెలలు గడిచినా ఇప్పటికీ ప్రధాన నిందితుడిగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకపోవడం అత్యంత అన్యాయమని విమర్శించారు.ఇట్టి కేసులో ౦1గా ఉన్న ఎస్సై సురేష్ రెడ్డిని కాపాడుతూ ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేయగా, కోదాడ సిఐ ప్రతాప్ లింగాన్ని మాత్రం బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో సస్పెండ్ చేయడం వివక్షకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో సూర్యాపేట జిల్లా డీఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారుల మద్దతు ఉండటమే ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడానికి కారణమని తెలిపారు.ఈ నిర్లక్ష్యానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అండదండలే కారణమని స్పష్టంగా అర్థమవుతోందని ఆయన మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే ఈ అంశంపై స్పందించి మౌనం వీడకపోతే, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.పోలీసు వ్యవస్థలో ఒకరిని కాపాడుకోవడానికి ఇంకొకరు తప్పుల మీద తప్పులు చేస్తూ వ్యవస్థ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన కనకయ్య మాదిగ, ఈ కేసులో నిజాయితీగా విచారణ జరిపి చట్టాలపై ప్రజల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కర్ల రాజేష్ కస్టోడియల్ డెత్‌కు బాధ్యులైన అందరిపై మర్డర్ కేసు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, అలాగే కర్ల రాజేష్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల మాజీ ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లు, లంజపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# దాడి కేసులో 10 మంది రిమాండ్

చింతలపాలెం, జనవరి 20 (ప్రజాజ్యోతి): చింతలపాలెం మండలం తమ్మారం గ్రామంలో జరిగిన దాడి ఘటనకు సంబంధించి 10 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 16న తమ్మారం గ్రామంలోని తిరుపతమ్మ గుడి సమీపంలో పాత విభేదాల నేపథ్యంలో తిమ్మిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన కొందరు గుంపుగా ఏర్పడి ఆయుధాలు, రాళ్లు, కర్రలతో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. ఘటనను వీడియో తీస్తున్న సూరగాని మహేష్ పై కూడా దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఈ కేసులో 18 మందిని నిందితులుగా గుర్తించగా, దర్యాప్తులో భాగంగా మంగళవారం 10 మందిని మేళ్లచెరువు శివారులో అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. మిగిలిన 8 మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ వెంకటరెడ్డి

**ఏరైవ్ ఏలైవ్ 2026 కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ వెంకటరెడ్డి**




అడ్డగూడూరు జనవరి 20( ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్ర గూడూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్ష్మ్రష్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏరైవ్ ఏలైవ్ 2026 కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు తల్లిదండ్రులు మైనర్లకు టు వీలర్ వెహికల్స్ ఇవ్వకూడదు అన్నారు.వాహనాలకు ఇన్సూరెన్స్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలని,ఓవర్ స్పీడ్ వాహనాలు నడపొద్దని సూచించారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో చిర్రగూడూర్ గ్రామ సర్పంచ్ సోమనారాయణగౌడ్, ఉప సర్పంచ్ షీలా లింగమల్లు, మందుల సోమయ్య కూటి కంటి రమేష్ , గోపాల్ ఉపెనీదర్ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు,యువకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**మునగాల, జనవరి 20 (ప్రజా జ్యోతి):**

ప్రజా జ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మునగాల పోలీస్ స్టేషన్‌లో మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సమాజ హితం కోసం నిజాయితీగా పనిచేసే మీడియా వ్యవస్థ ప్రజాస్వామ్యానికి బలమని ఆయన పేర్కొన్నారు.ప్రజా జ్యోతి క్యాలెండర్‌లో పొందుపరిచిన ముఖ్యమైన తేదీలు, పండుగలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం గా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ప్రతినిధులు, స్థానిక పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు

నార్కట్ పల్లి , జనవరి 20 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోనిశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము చెరువుగట్టు నందు మంగళవారం రోజున గట్టు కింది అమ్మవారి ఆలయ హుండీలు మరియు గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను



లెక్కించడము జరిగినది గట్టు కింద అమ్మవారి ఆలయ హుండీ3,85,695/-లు ఆదాయము మరియు గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయం హుండీ ఆదాయము28,98,762/-లు మొత్తం 52 రోజులకు గాను 32,84,457/-లు ( అక్షరాల ముప్పై రెండు లక్షల యానబై నాలుగు వేల నాలుగు వందల యాబై ఏడు ) హుండీ లెక్కింపు జరిగినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు.

# లాకప్ కాదు ? హత్యాగారం!

**రాక్షస పోలీస్ పాలనకు చరమగీతం**

**జనవరి 24న చలో కోదాడ నిరసన సభ**

**మునగాల, జనవరి 20 (ప్రజా జ్యోతి)**

:కోదాడ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పోలీస్ రాజ్యం, లాఠీ రాజ్యానికి వ్యతిరేకంగా జనవరి 24న నిర్వహించనున్న చలో కోదాడ(నిరసన సభ) కార్యక్రమానికి మునగాల మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మునగాల మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ?“లాకప్ డెత్ అనేది ప్రమాదం కాదు? ఇది వ్యవస్థాత్మక హత్య” అని స్పష్టం చేశారు. కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసి, కోదాడ రూరల్ సీఐ, చిలుకూరు ఎస్సై పథకం ప్రకారం చిత్రహింసలకు గురిచేసి చివరకు మరణానికి కారణమయ్యారని తీవ్ర ఆరోపణలు చేశారు.కోదాడ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అణిచివేసేందుకు అన్ని శాఖల అధికారులను, పోలీసులను ఉసిగొలిపి అక్రమ కేసులు పెట్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యం కాదు, ఇది ఖాకీ పేరుతో అణచివేత రాజ్యం అని మండిపడ్డారు.ఎమ్మెల్యేను ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గత నెలలో



జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకత్వంపై జరిగిన దాడులే ఇందుకు నిదర్శనమని తెలిపారు.మునగాల మండలంలోని నారాయణగూడెం దళితులపై, తిమ్మారెడ్డిగూడెం, మాధవరం గ్రామాల్లో జరిగిన దాడుల పరంపర ఇప్పటికీ కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ దౌర్జన్యాలు, పోలీస్ అండతో సాగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే చలో కోదాడ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని“పోలీస్ రాజ్యం కాదు ? ప్రజా రాజ్యం కావాలి” అనే నినాదాన్ని ముక్తకంఠంతో వినిపించాలని తొగరు రమేష్ పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై బిఆర్ ఎస్ పార్టీ నాయకుల ఫిర్యాదు

**నల్గొండ టౌన్ జనవరి 20(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా ఎస్పీ ని వారి కార్యాలయంలో కలిసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైకేసు నమోదు చెయ్యాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఆందోళన కలిగించే విధంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించే రీతిలో, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ ని, బిఆరెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అవమానపరిచే విధంగా బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టమని, పార్టీ జెండా దిమ్మెలు కూల్చివేయాలని వ్యాఖ్యానించడం పట్ల ఫిర్యాదు చేస్తూ. ప్రజాస్వామ్యాని కే విఘాతం కలిగించేలా వారి వ్యాఖ్యలు ఉన్నందువలన, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



పత్రాన్ని అందచేశారు. ఎస్పీ ని కలిసిన వారిలో.. శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి, జడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కొండూరు సత్యనారాయణ సయ్యద్ జాఫర్ జమల్ ఖాద్రి తదితరులు ఉన్నారు.

# దామెర గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యేకు విన్నపం

**నాంపల్లి, జనవరి,20(ప్రజా జ్యోతి):**

మండలంలోని దామెర గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మంగళవారం దామెర సహదేవ్ మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందించి, పలు సమస్యలు విన్నవించారు. దామర నుంచి చిట్టెంపాడు, కమ్మగూడెం వరకు ప్రధాన రహదారి గుంతలు గుంతలుగా మారింది. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. చిన్నపాటి వర్షం వస్తే వర్షం నీరు వీధుల్లో చేరి బురదగా మారుతుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నారు. బెల్ట్ షాపుల నివారణకు సహకారం అందించాలని, గ్రామపంచాయతీ భవనానికి నిధులు కేటాయించాలని కోరారు. అర్హులైన అందరికీ కొత్త పించన్లు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కరెంట్ తీగలు లైన్ మార్పిడి చాలామంది ఇండ్లపై నుంచి ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రహరీ గోడ నిర్మించుటకు నిధులు కేటాయించాలని, దామర గ్రామంలోకి బస్సు సౌకర్యం లేక ప్రజలు, చదువుకునే విద్యార్థులు స్కూల్, కాలేజీకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. మధ్యలోనే ఆపేస్తున్నారు. చెరువు కట్టను బలోపేతం చేసి రైతులకు ఉపయోగంలోకి తేవాలని తెలిపారు. దామెర నుంచి నేరళ్లపల్లి, లింగోటం, వట్టిపల్లి, వడ్డేపల్లి, పెద్దాపురం డొంక రోడ్లను అందుబాటులోకి తేవాలి. అదేవిధంగా సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా దామర గ్రామానికి కేటాయించిన వాటర్ ఫిల్టర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉంది. అందుకు బోరు వేయించి సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో తల్లోజ్ ప్రవీణ్ చారి, గుణగోని నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# షిర్డీ సాయిబాబా మందిరంలో తొలి వార్షికోత్సవ వేడుకలు

**మునగాల జనవరి 20(ప్రజా జ్యోతి):**

మనగాల మండల కేంద్రంలోని శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో స్వామి వారి ప్రతిష్ట మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరంలో అడుగు పెట్టింది. ఈ సందర్భంగా శ్రద్ధా భక్తులతో నిండిన మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక సందర్భంలో ఉదయం



8:30 గంటలకు అభిషేకం, 10:10 గంటలకు హోమం, 11:30 గంటలకు సత్సంగం మరియు మధ్యాహ్నం 12:00 గంటలకు హారతి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం 12:30 గంటలకు అన్నప్రసాద విరాళం కూడా భక్తులకు అందజేయబడింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామి కృపను పొందినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం స్వామి ప్రేమతో నిండిన, శాంతి మరియు భక్తితో కూడిన సందర్భంగా జరిగింది. మందిరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చింతలపాలెం జనవరి 20 (ప్రజా జ్యోతి)**

: గుడిమల్కాపురం సబ్ స్టేషన్ లో పరిధిలో సోలార్ 11 కేవీ కొత్త లైన్లు వేస్తున్న నేపథ్యంలో 11 కేవీ తమ్మవరం ఫిడర్ ప్రాజెక్ట్ వైపు ఉన్న లైన్లకు, 11 కేవీ ప్రాజెక్ట్ ఫిడర్ మీద నెమలిపురి కాలనీకి మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని చింతలపాలెం విద్యుత్ ఏఈ సైదయ్య ఒక ప్రకటన లో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు: హైకోర్టు కీలక ఆదేశాలు

తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్‌లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్‌ల విషయంలో వాహనదారులను బలవంత పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్‌లు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్?ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు ఈ ఆదేశాలు జారీ చేసింది. చలాన్‌లు చెల్లించాలని వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాన్ని ఆపడం వంటి చర్యలకు పాల్పడ వద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచించింది. వాహనం ఆపినప్పుడు వాహనదారు స్వచ్ఛందంగా చలాన్‌లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేయవచ్చని పేర్కొంది. వాహనదారులు చలానా చెల్లించడానికి ఇష్టపడకుంటే చట్ట ప్రకారం వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

# బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

## బాలికల విద్యతో, బాల్యవివాహాలను అరికట్టవచ్చు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ జనవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

బాలిక విద్యను ప్రోత్సహించడమే బాల్యవి వాహాలను అరికట్టేందుకు పరిష్కారమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ ప్రాంగణంలో "ఆశ్రిత" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ సహకారంతో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో "జాగ్రత్త" పేరుతో రూపొందించిన బాల్య వివాహాల విముక్తి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. దేశంలో ఆదర్శ భావాలు, అభివృద్ధి చెందుతున్న సమయంలో బాల్య వివాహాలలాంటి సామాజిక రుగ్మతలు ఉండరాదని కలెక్టర్ అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందే బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమే కాక, నేరమని, ఈ చర్యలు బాలల భవిష్యత్తును దెబ్బ తీయడమే కాకుండా, వారి ఆరోగ్యం, విద్య, హక్కులపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. బాల్యవివాహాలు జరగకుండా ఉండాలంటే చదువు ఒకటే మార్గమని, విద్య పట్ల పిల్లలకు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులలో మార్పు రావాలన్నారు. బాల్యా వివాహాల నిరోధక చట్టం ప్రకారం బాల్య వివాహాలు నేరమని, ఎవరు బాల్య వివాహాలు చేసిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశా రు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించి బాల్యవివాహా లను అడ్డుకోవాలని కోరారు. బాల్య వివాహల నిర్మూలనకు రూపొందించిన ప్రచారరథం జిల్లా వ్యాప్తంగా గ్రామాలు , మండలాల్లో తిరుగుతూ పాటలు, నినాదాలు, పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, సీడీ పీవో హరిత,ఆశ్రిత స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ నాగరాజు,గణేష్, చింతకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో స్వాదీనం చేసుకుని సర్దేశారు..!

## ఎట్టకేలకు ఎన్ఎస్పి డి ఈ ఆఫీస్ లోనే సబ్ రిజిస్టర్ కార్యాలయం

## కలెక్టర్ ఆదేశాలు పాటించకపోతే చర్యలు తప్పవు – సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, జనవరి 20,( ప్రజాజ్యోతి ):**

పంతం నెగ్గించుకున్న సబ్ రిజిస్ట్రార్ అధికారులు ఎట్టకేలకు ఎన్ఎస్పిడిఈ కార్యాలయంలోనే సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏర్పాటు చేశారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత ఉన్నతాధికారి ఆదేశాలతో డి ఈ కార్యాలయానికి చేరుకుని వారి సామాను పక్కనపెట్టి, సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించిన సామాను సర్దేశారు, బోర్డు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రెండు శాఖల మధ్య సమన్వయ లోపంతో ఎన్ఎస్పి సబ్ రిజిస్టర్ అధికారులు సిబ్బంది తీవ్రవాగ్వివాదానికి దిగి రచ్చకెక్కారు. నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ సందర్శించారు. అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీ చేయాలని, అనుకూలమైన ఇతర శాఖల కార్యాలయ ప్రాంగణాలలో ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. దాని ప్రకారం జిల్లా కలెక్టర్ జిల్లావ్యాప్తంగా పలు కార్యాలయాలకు ఇతర శాఖల భవనాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సహకరించారు అన్నారు. మిర్యాలగూడలో ఎన్ఎస్పీ అధికారులు కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించటం పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సేవ కోసం ఏర్పడిన అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు.

